క్లుప్తంగా

నర్సరీల పరిశీలన



రెంజల్(బోధన్): రెంజల్‌లోని శివాలయం పక్కన గల నర్సరీని ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ మంగళవారం పరిశీలించారు. మండలానికి 70 వేల మొక్కల పెంపకం లక్ష్యంగా అధికారులు నిర్ణయించారని ఇప్పటికే 40 శాతం మొక్కలను నాటడం పూర్తిచేసినట్లు ఆయన వివరించారు. ప్రతి గ్రామంలో నర్సరీలను సిద్ధం చేసినట్లు వివరించారు. సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఈసీ శరత్‌చంద్ర, జీపీ కార్యదర్శి రాజేందర్‌రావు, టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ శోభన్ ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



రెంజల్(బోధన్): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి దుర్గాప్రసాద్ సూచించారు. రెంజల్‌లోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. 'అమ్మ ఆదర్శ పాఠశాల' కింద మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. విద్యార్థులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. ర్వాహకురాలు శ్యామల ఉన్నారు.

ప్రసాదాల విక్రయానికి వేలం



బోధన్‌రూరల్: పట్టణంలోని శ్రీచక్రేశ్వర శివాలయంలో లడ్డు, పులిహోర ప్రసాదాలు అమ్మకానికి దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు. ఐదుగురు వ్యక్తులు రూ.10వేలు చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. నిజామాబాద్‌కు చెందిన రమేష్ రూ.2,80,800లు వేలం పాడి, ప్రసాదాల అమ్మకం హక్కులను దక్కించుకున్నట్లు ఆలయ ఈవో రవీందర్ గుప్తా తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ పర్యవేక్షణాధికారిలక్ష్మణ్, ఈవో రవీందర్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ రాములుపాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం



బోధన్‌టౌన్(బోధన్): ఎస్‌బీఐ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తామని ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్‌కుమార్, డీజీఎం బిజయ్‌కుమార్ సాహూ అన్నారు. పట్టణంలోని ఎస్బీఐ ప్రధాన బ్రాంచ్‌ను ఆధునీకరించి, మంగళవారం వారు పునఃప్రారంభించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. బ్యాంకులో ఖతాదారులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా పరిధిలో నాలుగు నూతన బ్రాంచ్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని, నాలుగు బ్రాంచ్‌ల్లో రెండు బోధన్‌లో ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ యేడాది మార్చి 31 లోపు ప్రారంభం అవుతాయన్నారు. ఏజీఎం కోలేటి మహేశ్వర్, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ప్రదీప్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

బాల్కొండ ఖిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలి

బాల్కొండ: మండలకేంద్రంలోని ఖిల్లా అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులను కేటాయించాలని బాల్కొండ ఖిల్లా పరిరక్షణ సమితి సభ్యులు ప్రధాని మోదీని కోరారు. ఈమేరకు మంగళవారం వారు వినతిపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు నర్సింగ్‌రావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేల్పూర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉన్న ఓపెన్ స్కూల్‌లో ఎస్సెస్సీ, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు వచే నెల 20లోపు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అపరాధ రుసుముతో అక్టోబరు 3వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వివరాలకు 9440839040, 8522855825ను సంప్రదించాలని తెలిపారు.

రైతులకు రుణాల అందజేత



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల సహకార బ్యాంకులో రుణాలు మాఫీ అయిన రైతులకు మంగళవారం నూతనంగా రుణాలను చైర్మన్ గంగాధర్ అందజేశారు. సీఈవో గంగాధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో జోరుగా రేషన్ దందా

- కిలో బియ్యం రూ.15కి కొనుగోలు.. రూ.20కి విక్రయం
- బాల్కొండ కేంద్రంగా ఇతర ప్రాంతాలకు తరలింపు
- పట్టించుకోని అధికారులు



వేంపల్లిలో వ్యాపారి కొనుగోలు చేసిన బియ్యం

బాల్కొండ: పేదల ఆకలి తీర్చుట కోసం ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తోంది. కానీ కొంతమంది వ్యాపారుల వల్ల బియ్యం పక్కదారి పడుతున్నాయి. అంతేకాకుండ రాష్ట్రాన్ని దాటి ఇతర రాష్ట్రాలకు సైతం తరలిపోతున్నాయి. అయినా సంబంధిత అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మోపెడ్ వాహనాలపై తిరుగుతూ..

మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఉదయం నుంచే వ్యాపారులు మోపెడ్ వాహనాలపై తిరుగుతూ కిలోకు రూ.15చొప్పున కొనుగోలు చేస్తున్నారు. అలా కొనుగోలు చేసిన బియ్యాన్ని మధ్యవర్తి వ్యాపారికి రూ.20కి విక్రయిస్తున్నారు. అనంతరం ఆ వ్యాపారి బడా వ్యాపారులకు రూ.25వరకు విక్రయించుకుంటున్నాడు. ఇలా పేదల బియ్యం పెద్దల పాలవుతున్నాయి. ఇలా ప్రతినెల ఒకటో తేది నుంచి 15వ తేది వరకు పల్లెల్లో రేషన్ బియ్యం కొనుగోలు యథేచ్ఛగా కొనసాగుతోంది. వ్యాపారులు నేరుగా రేషన్ బియ్యాన్ని మండల కేంద్రానికి తరలిస్తున్నారు. అక్కడి నుంచి రాత్రి వేళల్లో డీసీఎం వాహనాల్లో బియ్యంను ఇతర ప్రాంతాలకు విక్రయించుటకు తరలిస్తున్నారు. పలుమార్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. కానీ అసలు దోషులను తప్పించి ఇతరులను కేసుల్లో ఇరికించారనే విమర్శలు ఉన్నాయి.

రేషన్ షాపుల నుంచే..

కొన్ని రేషన్ షాపుల నుంచే నేరుగా బియ్యం వ్యాపారుల వద్దకు చేరుతున్నాయి. పల్లెల్లో దాదాపుగా అందరికి రేషన్‌కార్డులు ఉన్నాయి. పదెకరాల వ్యవసాయ భూమి ఉన్న ఆసామికి కూడ రేషన్ కార్డు ఉంది. కానీ అలాంటి వారు రేషన్ బియ్యం తీసుకోరు. రేషన్‌ను నేరుగా రేషన్ డీలర్‌కు కిలో బియ్యం రూ.10కి చొప్పను విక్రయిస్తున్నారు. అనంతరం డీలర్లు వ్యాపారులకు రూ.15కు కిలో విక్రయిస్తున్నారు. ఇలా మండలంలో రేషన్ దందా దర్జాగా సాగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రేషన్ దందాకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

అన్ని రంగాల్లో ఆర్మూర్‌ను అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా కృషిచేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వర్షకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టిన 40 అంశాలను పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8నెలలు గడుస్తున్నా ఆర్మూర్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించలేదని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి అన్నారు. ఆర్మూర్‌లో కుక్కల బెడదపై కలెక్టర్ స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఆర్మూర్ అభివృద్ధికి జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణరావు 25కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వైస్ చైర్మన్ షేక్‌మున్ను, కమిషనర్ రాజు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



బోధన్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి
- బోధన్ ప్రభుత్వ ఆస్పత్రి పరిశీలన

బోధన్‌టౌన్(బోధన్): ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. అలాగే రోగులు, రోగి బంధువులు వైద్యులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. పట్టణంలోని బోధన్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో తిరుగుతూ రోగులతో మాట్లాడారు. అనంతరం వైద్యుల వివరాలు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆస్పత్రిలో గైనకాలజిస్టు బదిలీ అవడం వలన ప్రసవాలు తగ్గాయని, గతంలో 300 ప్రసవాలు జరిగేవని, గైనకాలజిస్టు లేకపోవడం వలన జిల్లా కేంద్ర ఆస్పత్రికి రిఫర్ చేశారని, ప్రస్తుతం ఒక గైనకాలజిస్టు అందుబాటులో ఉన్నారని, ప్రసవాలు జరుగుతున్నాయని, మరో ఇద్దరు గైనకాలజిస్టులు త్వరలోనే వస్తారని పేర్కొన్నారు. అలాగే ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఆస్పత్రిలో గతంలో ఏర్పాటు చేసిన నర్సింగ్ పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. డయాలసిస్ వార్డును కిందికి మార్చడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, వైద్యులు సందీప్, సోఫీ, డీసీసీ డెలిగెట్ గంగాశంకర్, నాయకులు నరేందర్‌రెడ్డి, హరికాంత్‌చారీ ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం..

బోధన్‌రూరల్: బోధన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా సాలూర మండలంలోని హున్స గ్రామానికి చెందిన చీల శంకర్ నియమితులయ్యారు. ఈసందర్భంగా పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో చీల శంకర్ దంపతులు మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసి సత్కరించారు. ఏఎంసీ వైస్ చైర్మన్‌గా నియమించినందుకు ఆయన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు గంగజి శంకర్, నరేందర్, నాగేశ్వర్ రావు, ప్రకాష్, అశోక్, శివ ప్రసాద్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఏఎంసీ ప్రతినిధులు

నియోజకవర్గ వ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ



నందిపేట్(ఆర్మూర్): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడికి నిరసనగా ఆర్మూర్ నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తామని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి తెలిపారు. నందిపేట్ మండలంలోని వెల్మల్, ఐలాపూర్, తల్వేద, నందిపేట గ్రామాలలో మంగళవారం ఆయన పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజల్లో నిత్యం ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొండూరు రాజు, పెయింటర్ రాజు, లక్కంపల్లి చిన్నయ్య, సాయికిరణ్, అరుట రమేష్ ఉన్నారు.

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలకేంద్రంలో మంగళవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి పంపిణీ చేశారు.

ప్రహరీ నిర్మాణానికి విరాళం

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలోగల పురాతన శివాలయానికి ప్రహరీ నిర్మాణానికి మంగళవారం బినోల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మండ్లు రూ.25వేలను విరాళంగా అందజేశారు. వీడీసీ ప్రతినిధులు ఆర్మూర్ సురేష్, స్వామి, సుధాకర్, మోహన్, కిషన్, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

- భక్తిశ్రద్ధలతో కలశపూజ



వేల్పూర్: మండలంలోని పడగల్ గ్రామంలో మంగళవారం శుక్రవారం దేవి ఆలయం వద్ద భక్తిశ్రద్ధలతో కలశపూజ నిర్వహించారు. నేడు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు వీడీసీ ప్రతినిధులు తెలిపారు. ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

గ్రామాల్లో వైద్యశిబిరాలు




నందిపేట్(ఆర్మూర్): నందిపేట పీహెచ్‌సీ పరిధిలోని కంఠం గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు 193 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, దేవానంద్, పద్మావతి, సురేందర్, ఏఎన్ఎం రేణుక పాల్గొన్నారు.

వర్ని: మండలంలోని మల్లారం, బెల్యా నాయక్ తండాల్లో మంగళవారం వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్యులు ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఎంపీవో మారుతి, హెల్త్ ఆఫీసర్ కృష్ణవేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎడపల్లిలో..

ఎడపల్లి: మండల కేంద్రంలో బుధవారం వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆయుష్ డాక్టర్ వెంకటేష్ తెలిపారు. ఈమేరకు మంగళవారం శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నందిపేట్ (ఆర్మూర్): నందిపేట మాజీ ఎంపీటీసీ గాండ్ల నర్సాగౌడ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి పరామర్శించారు. భూతం సాయిరెడ్డి, అరుట్ల రమేష్, పెయింటర్ రాజు, నాగ సురేష్, కుమ్మరి చిన్నయ్య పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన




మాక్లూర్: మండలంలోని కల్లెడి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం సరస్వతిదేవి, గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. మాజీ ఉప సర్పంచ్ పుంజు మనీష్‌గౌడ్, బొడిగం నాగేష్ విగ్రహాలను కొనుగోలు చేయగా గ్రామానికి చెందిన యువకులు విగ్రహాదాతలకు తమ వంతుగా సహకరించి పాఠశాల ఆవరణలో ప్రతిష్ఠించారు.

బాధ్యతల స్వీకరణ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల నూతన ఎఫ్‌ఏసీ (ఫుల్ అడిషనల్ చార్జ్)ప్రిన్సిపాల్‌గా వేణుప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని జీజీ కళాశాల అర్థశాస్త్ర సహాయ అచార్యులుగా విధులు నిర్వహిస్తున్న వేణుప్రసాద్ ఆర్మూర్‌కు బదిలీపై వచ్చారు.

బదిలీ అయిన అధికారులకు సన్మానం



వర్ని(చందూర్): చందూర్ గ్రామపంచాయతీకి బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నగేష్, బిల్ కలెక్టర్ మహేష్‌లను మంగళవారం చందూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ప్యారం అశోక్ సన్మానించారు. మాజీ ఎంపీటీసీ శంకర్, గుర్ల మహేందర్ పాల్గొన్నారు.

చైల్డ్ వెల్ఫేర్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాం

బోధన్‌టౌన్: పట్టణంలోని రాకాసీపేట్ కాలనీలో తమ బిడ్డ ఇంట్లో పనిచేయకపోవడంతో తల్లిదండ్రులు కొట్టిన ఘటన మా దృష్టికి వచ్చిందని, దీంతో బాలుడిని అదుపులోకి తీసుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు పట్టణ సీఐ వీరయ్య మంగళవారం తెలిపారు. వారి నిర్ణయం ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు.

హైదరాబాద్ తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు

వేల్పూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ స్వాగత ర్యాలీలో పాల్గొనడానికి మంగళవారం వేల్పూర్ మండల నాయకులు హైదరాబాద్‌కు తరలివెల్లారు. నాయకులు మంద ప్రభాకర్, బొయిడి బాలకిషన్, బక్కొల్ల ప్రశాంత్, రాహుల్, ప్రవీణ్ ఉన్నారు.

విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ



మోర్తాడ్: మండలంలోని సుంకెట్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు రూ.50వేల విలువ చేసే యూనిఫాంలను కరీంనగర్‌కు చెందిన కేసీ డైగ్నోస్టిక్ వ్యవస్థాపకులు డాక్టర్ రావికంటి చాందిని కృష్ణచైతన్య సహకారంతో కొనుగోలు చేసినట్లు హెచ్‌ఎం పెద్ది సంతోష్‌కుమార్ తెలిపారు. పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

వేల్పూర్ మండలంలో..



వేల్పూర్: మండలంలోని మోతె ప్రైమరీ, హైస్కూలు విద్యార్థులకు మంగళవారం ఎజిలిటి లాజిస్టిక్ సంస్థ ప్రతినిధులు బూట్లు వితరణ చేశారు. అలాగే కుకునూర్ విద్యార్థులకు సైతం బూట్లు అందజేశారు. ఎజిలిటి సీఎస్ఆర్ డైరెక్టర్లు సురేష్‌కుమార్, వెంకట్, కేతరి మనోహర్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో 100 మీటర్ల జాతీయ పతాకంతో విద్యార్థులు

హర్ ఘర్ తిరంగా ర్యాలీ



మాక్లూర్ మండలంలో..



ఎడపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నందిపేట్/మాక్లూర్/ఆర్మూర్‌టౌన్/ఎడపల్లి: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో మంగళవారం బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, విద్యార్థులతో కలిసి జెండాలను చేతపట్టి ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ నెల 14న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలన్నారు. నందిపేట మండలం ఐలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. మాక్లూర్ మండలంలో 500మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ తీశారు. ఆర్మూర్‌లో 100మీటర్ల తిరంగా పతాకంతో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్, ఆయా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఐలాపూర్ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



ఆర్మూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ, బీజేవైఎం నాయకులు

బంద్ ప్రశాంతం



రుద్రూర్ తహసీల్దార్ వెంకటేశంకు వినతిపత్రం అందజేస్తున్న హిందూసంఘాల సభ్యులు



ఏర్గట్లలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



మోర్తాడ్ మండలకేంద్రంలో..

రుద్రూర్/మోర్తాడ్/కమ్మర్‌పల్లి/వేల్పూర్/వర్ని: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం పలు మండలాల్లో హిందూ సంఘాలు ఇచ్చిన బంద్ విజయవంతమైంది. రుద్రూర్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, వేల్పూర్ మండలాల్లో ఉదయం నుంచే దుకాణాలు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు మూసి ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దాడులకు అరికట్టాలని డిమాండ్ చేస్తూ హిందూసంఘాల సభ్యులు స్థానిక తహసీల్ కార్యాలయాలకు తరలివచ్చి, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. నేడు చందూర్, వర్ని మండలాల్లో బంద్‌కు పిలుపునిచ్చినట్లు హిందూ సంఘాలు ఒక ప్రకటనలో వెల్లడించాయి.



వేల్పూర్‌లో మూసి ఉంచిన దుకాణాలు



భీమ్‌గల్‌లో..



కమ్మర్‌పల్లిలో..

ఎల్‌వోసీ మంజూరు


కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన గంగాధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బాధితుడి వైద్య చికిత్స కోసం మంగళవారం రూ.75వేల ఎల్‌వోసీని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి మంజూరు చేయించారు.

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని గంగాసముందర్ గ్రామానికి చెందిన మూడేళ్ల బాలుడు గూండ్ల సాత్విక్‌కు వైద్యం కోసం రూ.50వేల ఎల్‌వోసీని మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి చొరవతో ఎల్‌వోసీని అందించినట్లు నాయకులు శ్రీకాంత్ తెలిపారు.

కొవ్వొత్తుల ర్యాలీ

వర్ని: చందూర్ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి గ్రామస్తులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను నిరసిస్తూ ర్యాలీని చేపట్టినట్లు వారు తెలిపారు. దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	పాగల్ వీఎస్ కాదల్ (తెలుగు) – 02.15 భవనం 4.35, 10.20 సింబ (తెలుగు) – 7.35
స్క్రీన్-2 –	కమిటీ కుర్రోళ్లు – 12.30, 3.45, 07.00, 10.15
స్క్రీన్-3 –	మురారి (తెలుగు) – 11.05, 6.00, 10.00
స్క్రీన్-4 –	రాయన్ (తెలుగు) 11.40, 6.35, కల్కి 2898 ఏడీ (తెలుగు) – 2.50, 9.45